# స్వప్నంలాంటి రాత్రి

రాత్రి...

వెన్నెలరాత్రి. వెన్న ముద్దలా కన్పిస్తున్న అలాంటి వెన్నెల రాత్రిలో ఏ తోడూ లేకుండా ఒక్కణ్ణే ఫైవ్ స్టార్ హోటలంత బిల్డింగ్‌లో— నా బెడ్రూమ్‌లో ఒంటరిగా—

వెన్నెల కిరణాలు ఏటవాలుగా మల్లెపందిరిపై ప్రసరించి మల్లెపూలని మెరిపింప చేస్తూన్నాయ్ —

గుండెల మీద కొట్టినట్టు గడియారం ఎనిమిది గంటలు కొట్టింది. బరువుగా — పనివాళ్ళంతా వెళ్ళిపోయారు. అవుట్ హౌస్‌లో మాత్రం ముసలి రంగయ్య ఒక్కడే పడుకున్నాడు.

అసలీ టైములో నా భార్యే ఉంటే ఇలాంటి అందమైన రాత్రిలో రాత్రంతా కరిగి పోయేదాకా ఆమె గాఢ పర్విష్వంగంలో నేమా కరిగిపోయే వాడ్ని.

నవ్వుకున్నాను నా ఆలోచనకు నేనే! ఎంతో ప్రేమగా గుండెలపై ఒరిగిపోతూ పసిపాపలా మారం చేసే నా శ్రీమతిని— మూడ్ లేదనీ, రెస్ట్ కావాలని తప్పించుకునే వాడ్ని. అలాంటిదీ రోజు ... ఈ రాత్రి.

బిజినెస్ పనుల్లో కూరుకు పోయి యంత్రంలా తయారయి— నెలకు ఒకటి రెండుసార్లు తప్ప ఆ ముఖం చూడని నన్ను— నా ముఖం చూడ్డం ఇష్టం లేనట్టు తనికిక్కడ బోర్ కొడుతుందని, మీరొస్తే మా అమ్మగారింటికి వెళ్దాం ఇమ్మన మని డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌లా చిన్న చీటి రాసి పెట్టి మరీ కోపగించి వెళ్ళిపోయింది నా భార్య—

డబ్బుంది, హోదా వుంది, పెద్ద బంగళా... నౌకర్లు... రెండు కార్లు... కానీ ఇవన్నీ సుఖానికి నిర్వచనాలేనా?!

మొగుడనే వాడు ఇంటికొచ్చినప్పుడయినా తనతో కొన్ని గంటలు గడిపితే ఎంత బావుణ్ణుననే చిన్న కోరిక కూడా బిజినెస్ పనుల్లో మునిగిపోయిన నేను తీర్చలేదనే వెలితితో వాళ్ళమ్మ దగ్గరకు వెళ్ళిపోయింది.

ఆ ఆలోచన నా బద్ధకాన్ని ఎగరగొట్టింది. లేచి తలుపు తీశాను. దేవతలా ... యవ్వనంలో ఉన్న స్త్రీ. కళ్ళప్పగించి అలాగే చూస్తుండి పోయాను. మగాడ్ని మాట్లాడనివ్వని అందం ఆమెది...

''క్షమించాలి... ఇలాంటి సమయంలో తలుపు తట్టి మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు'' అంది.

ఏమిటో వెధవ బ్రతుకు! ఏదో సాధించాలి ఎంతో సంపాదించాలి అనే తపనతో వడక లాంటి జీవితాన్నుంచి ఉరుకులు— పరుగులు సాగించి అన్నీ సాధించుకున్న నేను—

సుఖం— సంతోషం— ముఖ్యంగా దాంపత్య సుఖం?!

'దబ్— దబ్'మని తలుపు చప్పుడయింది. లేవడానికి బద్ధకం అడ్డొచ్చి అలానే కూర్చొన్నాను. తిరిగి అదే శబ్దం. ఈసారి కొంచెం పెద్దదిగా'

ఓహ్! నా శ్రీమతి అలక సీను పూర్తయి నన్ను అల్లుకు పోవడానికి వచ్చిందేమో!

ఆ ఆలోచన నా బద్ధకాన్ని ఎగర కొట్టింది. లేచి తలుపు తీసాను.

దేవతలా... యవ్వనంలో ఉన్న స్త్రీ. కళ్ళప్పగించి అలాగే చూస్తుండి పోయాను. మగాడ్ని మాట్లాడనివ్వని అందం ఆమెది.

''క్షమించాలి... ఇలాంటి సమయంలో తలుపు తట్టి మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు'' అంది. తడిసి ముద్దయిన పోయిన ఆమె హెయిర్ నుండి నీటి ముక్కలు ముంచు బొట్లలా నేలను తాకి చిట్లి పోతున్నాయి.

''యస్... చెప్పండి'' అన్నాను. ఆమె అందాన్ని త్రాగేస్తూ.

''ఈ సిటీకి దూరంగా ఉన్న కాలనీలో మా ఫ్లాట్. స్నేహితురాలి దగ్గర కొచ్చి తిరిగి ఇంటికి పోదామని బస్టాండ్‌లో నిలుచున్నాను. బస్సు దొరుకుతుందన్న ఉద్దేశంలో మా స్నేహితురాల్ని పంపించేసాను. అనుకోకుండా పెద్ద వర్షం రావడం. బస్సు, ఆటో ఏవీ వర్షానికి రాలేదు. ఈ టైములో ఒంటరిగా అక్కడ నిలుచుండటం' మంచిది కాదని నడుస్తుంటే ముందు త్రాగుబోతుల గుంపు. వెనక్కి తిరిగి ఎటు పోవాలో తెలీని టైములో మీ ఇంట్లో లైటు వెలగడం నాక్కొంచెం ధైర్యాన్నిచ్చి నా కాళ్ళిటే లాక్కొచ్చాయి. వర్షం తగ్గాక వెళ్ళిపోదామని...'' అంది ఒకింత వణుకుతూ.

తాగిన మైకంలో గమనించనే లేదు. ఆమెను బయటే నిలబెట్టి మాట్లాడుతున్నానని! అర్థమయిన మరుక్షణంలో నా అజ్ఞానాన్ని తిట్టుకుని— ''సారీ' లోపలికి రండి. ముందు బట్టలు మార్చుకుందురు గాని...'' అని లోనికి నడిచాను. నన్ను అనుసరిస్తూ బెడ్రూమ్‌లోకి వచ్చింది.

అప్పుడు చూసానామె అందాన్ని. పాతికేళ్ళ వయసుంటుందేమో. మంచి ఒడ్డూ పొడుగూ తో తీరైన పొష్టదం. పచ్చటి పసుపు కొమ్ము మేని రంగు... ఎత్తయిన వక్ష సంపద... తడిసిన చీర లోంచి లోతైన బొడ్డూ యవ్వనం ప్రతి అవయవం లోకి చేరి నృత్యం చేస్తున్నట్లుంది.

బి. శ్రీహరి

వెళ్ళి బీరువా తీసి నా శ్రీమతి డ్రెస్ ఇవ్వాను. దానితో పాటు టవల్ కూడా ఇచ్చి తుడుచుకోమన్నాను.

"థాంక్ యూ సో మచ్..." ఈ సమయంలో మిమ్మల్నిబ్బంది పెడుతున్నట్లున్నాను" అంది జుట్టు తుడుచుకుంటూ—

## ఈ వారం శృంగార కథ

తర్వాత ప్రక్కనే ఉన్న రూంలోకెళ్ళి డ్రెస్ మార్చుకుని వచ్చిందామె.

నాలో కోర్కె ప్రాణం పోసుకుని సెకన్లతో పాటు పెరిగి పెద్దదయి పోతోంది. వెనుక నుంచి చూస్తే నా భార్యేమోననిపించేటంత దగ్గర పోలికలతో ఉంది. అద్దం ముందునించుని చిక్కు తీసుకుంటోంది.

"ఇంట్లో మీరొక్కరేనా... మీ భార్య..." అంది అనుమానంగా.

"లేదు. పన్నెండు పుట్టింటికెళ్ళింది. ఇంతకీ మీ పేరు" అడిగాను.


ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చొని "మై నేమిజ్ స్వప్న..." మరి మీ పేరు" అంది.

"మోహన్... అవును. మీ వారేం చేస్తుంటారు" మంగళ సూత్రం కనిపిస్తే అడిగాను.

విస్కీ గ్లాసులోకి వంపుతూ మీకేమయినా అభ్యంతరమా అని కళ్ళతో ప్రశ్నిస్తే ఫరవాలేదన్నట్టు కళ్ళతోనే బదులిచ్చింది.

"మా వారు బిజినెస్ చేస్తుంటారు. నెలంతా టూర్లు మీద రాష్ట్రాలన్నీ తిరుగుతారు. నెలకోసారి వస్తుంటారు... అదీ ఒక రెండు రోజులే ఇంట్లో గడిపేది" అంది కొంచెం బాధగా—

ఇంకా చలి వదలనట్లుంది. చేతులు రెండూ రబ్ చేసుకుని చెంపలకు ఆనించుకుంటుంది.



అజంతా శిల్పంలాంటి జవ్వని అందుకుంటే దగ్గరగా... ఈ రాత్రిలో... ఇలాంటి వాతావరణంలో—

మరో పెగ్గు లాగించాను.

భోజనం క్యారియర్‌లో రడీగా ఉండటంతో ఇద్దరం కల్సి భోజనానికి కూర్చొన్నాం. టేబుల్ వంగి అన్నం కలుపుతుంటే జాకెట్టులోంచి ఎప్పుడు విడుదలౌదామా అన్నంత ఉబికి కనబడే ఆమె వక్షస్థలం నన్ను ఉన్మత్తుణ్ణి చేసింది.

పది నిమిషాల్లో భోజనం ముగించి సిగరెట్టు వెలిగించాను.

అప్పటికి టైం పది గంటలు.

నాలో నరనరాన కోర్కెల తీవ్రత మెదడు చిట్లిపోతుందన్నంత టెన్షన్.

స్వప్న నా ఎదురుగా కూర్చొని కబుర్లు చెప్పండి అంది.

ఆమెను తినేసేలా చూసి— "ఏం చెప్పమంటారు?" అన్నాను తీక్షణంగా చూస్తూ—

నా చూపుల్ని అర్థం చేసుకుని కొంచెం సిగ్గుతో కనురెప్పల్ని సగానికి దించింది.

పెద్ద పెద్ద బిజినెస్ పార్టనర్స్‌తో రాత్రివేళ మీటింగులు, మందు పార్టీలు తర్వాత వరాల శాంతి మగువతో పొందు.

మరి నా భార్యకు?

ఆ ఆలోచన రాగానే ఆమె ముందు నేనెంతో చిన్నవాడినై పోయినట్టు... ఇంకా ఇంకా మరుగుజ్జుగా మారినట్లనిపిస్తుందిప్పుడు.

బెడ్రూం కిటికీ అవతల్నించి సన్నజాజి పరిమళం గాలిలో తేలూతూ వచ్చి శరీరాన్ని మత్తెక్కిస్తుంది.

నాలో నిలువెల్లా కోర్కెలు నిద్ర లేస్తున్నాయి...

గది నుండి బయటకొచ్చి చూసాను. ఆశ్చర్యం! ప్రకృతి మారిపోయింది. వెన్నెల క్రమేపి మాయమై దట్టమయిన నల్లని మేఘాలు ఆకాశాన్ని కంబళిలా కప్పేసాయి. ఒక్కసారే చల్లబడి పోయింది వాతావరణం.

సన్నగా తుంపరగా మొదలయిన వాన చూస్తుండగానే కుండలతో కుమ్మరించినట్లు భోరున కురుస్తోంది.

అసహనంతో లోపలికొచ్చి తలుపులు బిగించి పీటర్ స్కాచ్ విస్కీ బయటకు తీసాను. గ్లాసులోకి ఒంపి ఐస్ క్యూబ్ ఒకటి వేసుకుని మెల్లగా సిప్ చేసాను.

చల్లగా గొంతు దిగుతూనే మెల్లగా వేడెక్కడం ప్రారంభమయింది శరీరంలో—

జీడి పప్పు పకోడి నోట్లో నంజుకుంటూ డెబినర్ మాగ్జైన్‌లో పేజీలు యధాలాపంగా తిప్పుతున్నాను.

పావు... అర్ధ... పూర్తి నగ్నంగా వెర్రెత్తించే బొమ్మలు... వివిధ భంగిమల్లో... రెండు... మూడు పెగ్గులు లాగించేసరికి ఒళ్ళంతా ఆవిరి, తిమ్మిరి.

నిద్రపోయిన కోర్కె బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటోంది నా శరీరంలో. క్షణ— క్షణానికి అది పాపంలా నా శరీరమంతా వ్యాపించి మరో శరీరం కోసం తహ తహ లాడసాగింది.

కూర్చొనే ఎదురుగా ఉన్న నిలువుటద్దంలో నన్ను నేను చూసుకున్నాను.

నేను— నేనేనా అన్పించింది. మనిషిలో రాక్షసుడు నిద్రలేచినట్లు నాలోని కోర్కెంతా గడ్డ కట్టుకుపోయి కళ్ళలోకి పాకినట్లు ఎర్రటి కళ్ళు అద్దంలో... అశాంతి పెరిగిపోయింది. నరాల సలుపు ఎక్కువై పోయింది.

వర్షం ఇంకా కురుస్తూనే ఉంది. ఇందాకటి హోరు లేదు. నదిలా ప్రశాంతంగా మరో పెగ్గు లాగించాను.

లేచి నిలబడి ఆమె చేయి పట్టుకుని "ఐ వాంట్ యూ..." అన్నాను మత్తుగా.

బదులు పలుకలేదు. పట్టుకున్న చేతిని విదిలించుకోలేదు.

అర్ధాంగీకారమనుకుని చేతినుంచి భుజాల పైకి నా చేయిని పోనిచ్చాను. షాక్ కొట్టినట్టు చిన్నగా కదిలి కుర్చీలోంచి నా మీద వాలిపోయింది.

ఇక వదల దలుచుకోలేదు. దొరికిన అదృష్టాన్ని ఒడిసి పట్టుకుని మంచంపై పడుకోపెట్టా

కోర్కెల ఉధృతిలో నా పెదవులు ఆమె శరీరాన్ని తడుముతున్నాయి పూర్తిగా. నిలువెల్లా వశమైన ఆమె, నా చేతిలో వీణ అయింది. కాలి వేలి చివర నుండి తలలోని వెంట్రుక చివరి వరకూ శత తంత్రుల వీణలా నా చేతి సరిగమలకు ఆలాపనే అయ్యింది. గట్టిగా కౌగిలించుకున్నాను ఎముకలు విరిగిపోయేలా.

"ప్లీజ్... నెమ్మదిగా" అంది మైకం నిండిన కళ్ళతో

ఆమెకూ నాకూ మధ్య నున్న వలువల్ని ఒక్కొక్కటే వేరు చేసి నేల మీదకు గిరాటు వేస్తున్నాను. క్షణాలలో ఇద్దరం అప్పుడే పుట్టిన పాపాయిల్లా... నగ్నంగా... స్వచ్ఛంగా...

ఆమె పెదవుల అమృతాన్ని జుర్రుకుంటూ శంఖం లాంటి మెడ నుంచి ఎత్తయిన వక్షస్థలాన్ని అదుముకుంటూ పల్చటి బొడ్డుతో ఆడుకుంటూ క్రింది లోయలాంటి ప్రదేశాన్ని నిమురుతూ ఆరోహణ... అవరోహణ చేస్తున్నాను.

ఆమె మరింత గట్టిగా హత్తుకుంటూ నన్ను తనలోకి తీసుకుపోతోంది. నిశ్శబ్దంలోంచి నిట్టూర్పుల శబ్దం. ఈ సృష్టి ఆరంభానికి తెరుచుకున్న పుస్తకమే అయ్యింది. ఒళ్ళంతా చమటతో చిత్తడిగా తడిసిపోయి, ఇద్దరం బుసకొట్టే నాగుల్లా పాటేసుకుంటూ... కాటేసుకుంటూ ఒకరిలో ఒకరం ఐక్యమై పోయాం.

అరగంట తర్వాత కలసిన శరీరాలు తృప్తిగా విడివడ్డాయి.

ఆమె బాత్రూమ్‌కెళ్ళింది. ఫ్రెష్ అయి తిరిగి రావడానికి.

చెదిరిన లుంగీ మీదకు లాక్కుని, సిగరెట్టు వెలిగించాను.

ఆమె వచ్చింది. వస్తూనే మీద పడింది అల్లరి అమ్మాయిలా.

సిగరెట్టు రెండు దమ్ములాగి యాష్ ట్రేలో పడేసి— "సారీ! స్వప్నా— తాగిన మైకంలో, ఆవేశంతో, కేర్చితో కళ్ళు మూసుకుపోయి..." గిల్టీగా ఫీలవుతూ చెబుతున్న నా నోటిని ఆమె అరచేత్తో మూసేసి—

## మహిమ

భారతదేశం ఒలింపిక్స్‌లో పరుగుపందాలకు సంబంధించిన అంశాలలో అన్నిట్లోను గోల్డ్ మెడల్స్ సాధించడంతో భారత ప్రజలు ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. స్వదేశానికి తిరిగి వస్తున్న ఆ హీరోలకు స్వాగతం చెప్పడానికి మంత్రులు, ఫోటోగ్రాఫర్లు, పత్రికావిలేఖరులు ఢిల్లీ విమానాశ్రయంలో గుమిగూడారు.

ఇంతలో ప్లేన్ వచ్చి లాండ్ అవడంతో వారు ఒక్కొక్కరు తమ చేయిని ఊపుకుంటూ జనాల అభినందలు స్వీకరిస్తూ క్రిందికి దిగసాగారు.

పత్రికా విలేఖరులు ఆటగాళ్లను అంత పెద్ద స్థాయికి తీసుకువచ్చిన కోచ్‌ను చుట్టుముట్టి 'మన ఆటగాళ్లకు ఇంత బాగా కోచింగ్ ఎలా ఇవ్వ గలిగారు' అని అడిగారు. అందుకా కోచ్ "ఏముంది! రోజు ప్రాక్టీస్‌లో పరుగెత్తేప్పుడు నేను జీపులో వీళ్లను వెంబడిస్తూ నేను రాసిన కవితలు వినిపించేవాడని. వాటి బారి నుండి తప్పించుకోవడానికి వీరు తమ ప్రాణాలొడ్డి పరుగెత్తారు. అదే వీరిని ఈ రోజు ఈ స్థాయికి తెచ్చింది" అని చెప్పగానే విలేఖరులంతా చెల్లాచెదురవసాగారు ఎక్కడ అతని కవితల బాణాన్ని తమమీద సంధిస్తాడేమోనని భయంతో.

— బొమ్మెన శ్రీనివాసరావు

''ప్లీజ్ మోహన్! అంటే నన్నిష్టపడి నాతో గడపలేదా— కేవలం మీ కోర్కె తీర్చుకోవడానికేనా నాతో కలిసింది'' అంది.

కళ్ళలో సన్నటి కన్నీటి తెర. నన్ను విచిలితుణ్ని చేసింది.

''ఇష్టం లేకుంటే ఎలా ముట్టుకుంటాను... కానీ నీవు పెళ్ళయినదానవు'' అన్నాను.

''పెళ్ళయిన దాన్నే మోహన్! కానీ మావారు బిజినెస్ పనులు తప్పించి తనకో భార్యందనే సంగతే మర్చిపోయి మెకానికల్ గా గడిపేస్తుంటే— నా భావాలు— ఆశలు, నా కోరికలు— నా కన్నీళ్ళు ఎవరితోనూ చెప్పుకోకుండానూ, పంచుకోవడానికి ఎవరూ లేనట్టు నా యవ్వనమంతా అడవి కాచిన వెన్నెల్లా అయిపోతుంటే... దానికి పరిష్కారం... బోలెడు డబ్బుంది... వంటి మీద ఖరీదైన చీరలు... తులాలకు తులాలు వంటి మీద దిగేసుకోడానికి బంగారం కానీ నా బ్రతుకే బొగ్గులా తయారయింది. ఇద్దరం కల్సుకునే క్షణాలే తక్కువ. నాతో కల్సి గడిపే టైము బిజినెస్‌లో గడిపితే— మరికొన్ని లక్షలు సంపాదించవచ్చనే నా భర్త మూర్ఖత్వం. సిగ్గు విడచి అడిగితే, ''నీకేం తక్కువ స్వప్నా! దేనికి లోటు—'' అంటారు. నా హృదయంలో ఘోషించే ప్రేమ అలలు ఆయన్ని తాకవు. అలాంటి హృదయం కన్పించకుండా నగలు ధరించమంటారు. అందుకనే నాకో హృదయం కావాలి. నా హృదయంతో కల్సి పంచుకునే హృదయం ఎంత డబ్బయినా సరే! ఆ హృదయం మీ దగ్గరుందేమోనని మిమ్మల్ని అల్లుకుపోయాను. ప్లీజ్ మోహన్ అలాంటి హృదయాన్ని నాకివ్వగలరా! నా మనిషని చెప్పుకోవడానికి, నా స్వంతమని చెప్పుకోవడానికి ఓ భుజం ఆసరా కావాలి...'' అంటూ నా భుజాలపై వాలిపోయింది.

'ఛళ్' మని కొరడాతో కొట్టినట్లయింది. ఇన్నాళ్ళు ఇలాంటి ప్రేమ రాహిత్యంతోనేనా నా శ్రీమతి కూరుకుపోయింది. ఇంతకాలం ఇలాంటి వేదాన్నేనా తన గుండెల్లో అణచిపెట్టుకుని నా కోసం తపించి పోయేది. మైగాడ్! హృదయమంతా కరిగి— విశాలమైపోయి దాన్నిండా నా శ్రీమతిపై ప్రేమ నిండిపోయినట్లనిపించింది ఆ క్షణంలో— నా కళ్ళు చెమర్చాయి.

స్వప్నను బద్దకంగా మంచంపై పడుకోపెట్టి దుప్పటి కప్పి ''గుడ్ నైట్ స్వప్నా! ఉదయమే మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను'' అని నుదిటిపై చిన్న ముద్దిచ్చాను.

తృప్తిగా కళ్ళు ముసుకుని పడుకుంది.

తెల్లకాగితం తీసి వెంటనే రమ్మని నా శ్రీమతికి ఉత్తరం రాయడం ప్రారంభించాను.

●





అటెన్షన్ ప్లీజ్!

షెర్లాక్ హోమ్స్... హెర్క్యూల్ పాయిరో... పెర్రి మేసన్...
విన్నారుగా ఈ పేర్లు?
వీళ్ళలో ఎవర్నైనా మీరు సంప్రదించవచ్చు.
మరి, ఈ ప్రఖ్యాత డిటెక్టివ్‌లని కలుసుకునేదెలా?
'మయూరి' ఆ ఏర్పాటు చేసింది.

కథారచయిత దాదాహయాత్
వారం వారం మీకు సమర్పిస్తున్నారు

డిటెక్టివ్ ఖథలు

ఎడ్గార్ ఆలెన్ పో, సర్ ఆర్థర్ కానన్ డాయల్, అగథా క్రిస్టీ, ఎర్ల్ స్టాన్లీ గార్డ్‌నర్, ఎడ్గార్ వాలెస్ — ప్రపంచ సాహిత్యంలో శాశ్వతంగా నిలిచిపోయే రచయితలు ఇంకా మరికొందరు సృష్టించిన డిటెక్టివ్ కథలు.

అతి త్వరలో ప్రారంభం.